
## రూ.40కోట్లతో ఏటీసీ సెంటర్ ఏర్పాటు




లోపలి పేజీలో...


# మనం కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

మంగళవారం | 14 | అక్టోబర్ | 2025 | పేజీలు : 9

# ఇది ప్రజా ప్రభుత్వం


మంథని నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యం

చిల్లర మాటలు పట్టించుకోను

రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు

వేదాలకు నిలయంగా ఉన్న మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే మా లక్ష్యం అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం సోమవారం రాష్ట్ర దిద్దిన శ్రీధర్ బాబు మంథని క్యాంపు కార్యాలయంలో ముత్తారం మంథని రామగిరి కమాన్ పూర్ మండలాలకు సంబంధించిన 87 మంది లబ్ధిదారులకు చెక్కులు, 38 మంది లబ్ధిదారులకు శ్రీధర్ బాబు పంపిణీ చేశారు.





7 లో

-మంథని ,మనంన్యూస్

## ప్రజావాణి సమస్యల పరిష్కారంపై

# ప్రత్యేక దృష్టి సారించాలి



4 లో



5 లో

## ఆర్జీలు సత్వరం పరిష్కరించాలి

ప్రజావాణికి 271దరఖాస్తులు

కలెక్టర్ పమేలా సత్పతి

# బి.సి సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో



**జన్నారం, అక్టోబర్ 13(మనం న్యూస్):** జన్నారం మండల కేంద్రంలో సోమవారం జాతీయ.రాష్ట్ర బి.సి సంఘాల పిలుపు మేరకు జాతీయ రహదారి పై రాస్తా రోకో నిర్వహించడం జరిగిందని బి.సి సంగం జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య తెలిపారు.ఈయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం బి.సి ల 42 శాతం రిజర్వేషన్ బిల్లును శాసన సభలో ప్రవేశ పేట్టి ఆమోదించుకొని గవర్నర్ ఆమోదానికి పంపించడం జరిగిందని జి.ఓ 9 నీ రిలీజ్ చేయడం జరిగిందని దీని తరువాత కొందరు కుట్ర పన్ని తెలంగాణ హై కోర్టు లో కేసు వేయడంతో కోర్టు 6 వారాల గడువు తో స్టే విధించడం జరిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ రాస్తారోకో లో కడార్ల నర్సయ్య.ఆదేపు లక్ష్మి నారాయణ.గూడ అశోక్.రాగుల శంకర్.నందగోపాల్ మామిడి విజయ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి పంటల పరిశీలన



**కాసిపేట, అక్టోబర్ 13(మనంన్యూస్):** కాసిపేట మండలం మల్కేపల్లి గ్రామ రైతులు సాగు చేసిన వరి పంటలను సోమవారం మండల వ్యవసాధికారి సిహెచ్ ప్రభాకర్ క్షేత్రస్థాయి పర్యటన చేశారు. పంటదశ, ఆశించిన తెగులు పరిశీలించారు. ఈ సందర్భంగా వాటి నివారణ, పంట ఎదుగుదల, దిగుబడులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలను రైతులకు అవగాహ కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఉనికి కోసం గులాబీ ఆరాటం


**– కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ప్రదీప్**



**కాసిపేట, అక్టోబర్ 13(మనంన్యూస్):** ప్రభుత్వంలో లేక పోవడంతో ప్రజల్లో ఉనికి కోసం గులాబీ పార్టీ బిఆర్ఎస్ నాయకులు ఆరాటపడుతూ, బాకీ కార్డులంటూ ఊరూరు తిరుగుతున్నారని, కాసిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రత్నం ప్రదీప్ ఆరోపించారు. సోమవారం మండలంలోని కొండాపూర్ (యాప)గ్రామంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ప్రదీప్ మాట్లాడుతూ, గత పది ఏళ్లుగా అధికారంలో వున్న బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు యిచ్చిన హామీలను నెరవేర్చనందుకు, పక్కన పెట్టి కాంగ్రెస్ కు అధికారం కట్టపెట్టిన విషయాన్ని నాయకులు మరిచిపోయినట్టు ఉన్నారని ఎద్దేవ చేశారు. రాబోయే రోజుల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేరుస్తారనే విశ్వాసం ప్రజల్లో ఉందని అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పట్టంకడతారనే అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ ఆర్ సత్తయ్య, మండల నాయకులు గోలేటి స్వామి, దుర్గం ప్రవీణ్,ఉత్తూరి సత్తయ్య, రమేష్, మండల, గ్రామ కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 13 (మనం న్యూస్ ):** హైదరాబాద్ కోరీ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కాన్ఫరెన్స్ హాలు లో ఆదివారం నాడు టి. సి. ఏ. రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎండల లక్ష్మీనారాయణ నేతృత్వంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు మంచిర్యాల జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు పైడిమల్ల నర్సింగ్ తెలిపారు.నూతన టిసిఏ రాష్ట్ర అధ్యక్షులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు బి.బి. పాటిల్, ప్రధాన కార్యదర్శిగా ధరం గురువారెడ్డి, ఉపాధ్యక్షులుగా డాక్టర్ ప్రేమ్ చందర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా నుండి తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పైడిమల్ల నర్సింగ్, కార్యదర్శి అల్లం వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి మడే రాజేష్, కో ఆర్డినేటర్ జాడి శేఖర్, కోచ్ అల్లం గౌతమ్ పాల్గొని ఎన్నిక అయిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.




# సామూహిక వివాహాలకు మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నాలుగు క్వింటాళ్ల బియ్యం అందజేత



**బెల్లంపల్లి, అక్టోబర్ 13, (మనం న్యూస్):** ఈనెల 26వ తేదీన బెల్లంపల్లి తిలక్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగనున్న ఉచిత సామూహిక వివాహ మహోత్సవానికి బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య 4 క్వింటాళ్ల బియ్యాన్ని అందజేశారు. సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిన్నయ్య మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తిలక్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తిలక్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# నేడు విద్యుత్ సమస్యలు పరిష్కరించుకోండి


**బెల్లంపల్లి, అక్టోబర్ 13, (మనం న్యూస్ ):** బెల్లంపల్లి, తాండూర్, కాసిపేట మండలాల విద్యుత్ వినియోగదారులకు ఏమైనా సమస్యలు ఉంటే నేడు మంగళవారం రోజున పరిష్కరించుకోవచ్చని విద్యుత్ శాఖ ఏడీఈ రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. మూడు మండలాలకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్నా పరిష్కరించునున్న ట్లు ఆయన తెలిపారు. ఇట్టి పరిష్కార వేదిక స్థానిక బెల్లంపల్లి రూరల్ సెక్షన్ వద్ద ఉంటుందని, దీనికి చైర్ పర్సన్ ఎరుకుల నారాయణ హాజరవుతారని, ఆయన సమక్షంలో పరిష్కారం చేయనున్నట్లు ఏడీఈ వివరించారు. ఇట్టి అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగంచేసుకోవాలని కోరారు. ఇట్టి వేధిక ఉదయం 10.30 నుండి మద్యాహ్నం 1 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు.



# బోధకాల వ్యాధి గ్రస్తుల సర్వే

**జన్నారం, అక్టోబర్ 13(మనం న్యూస్):** బోదకాల వ్యాధి గ్రస్తుల కోసం సోమవారం సర్వే నిర్వహించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వ్యాధి నివారణే లక్ష్యంగా మండల కేంద్రంలో నీ గాంధీనగర్ కాలనీలో రాండమ్ సర్వే నిర్వహించారు.మండలంలో నీ అన్ని గ్రామాలలో ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని డా.వుమా శ్రీ తెలిపారు.మండల ప్రజలు దీనిని సద్వినియోగ పరచుకోవాలన్నారు.

# పేద బడుగు బలహీన వర్గాల పెన్నిధి గుండా మల్లేష్




**బెల్లంపల్లి, అక్టోబర్ 13, (మనం న్యూస్ ):** బెల్లంపల్లి పట్టణంలో పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి అధ్యక్షతన సిపిఐ దివంగత నేత కామ్రేడ్ గుండా మల్లేష్ గారి 5 వ వర్ధంతి జరుపుకోవడం జరిగినది, వారు మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ గుండా మల్లేష్ గారు సామాన్య రైతు కుటుంబంలో పుట్టి భారత కమ్యూనిస్టు పార్టీలో అంచలంచెలుగా ఎదిగి నాలుగుసార్లు బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గా బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలకు మరి ఆసిఫాబాద్ నియోజకవర్గ ప్రజలకు వారి యొక్క సేవలను అందించడం జరిగినది వారి ఐదో వర్ధంతి బెల్లంపల్లి పట్టణ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని వారున్నారు, ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి కామ్రేడ్ రాముడు లక్ష్మణ్ గారు గుండా మల్లేష్ గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది, పట్టణ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వర్ధంతి సభలో మాట్లాడుతూ 5వ వర్ధంతి జిల్లా వ్యాప్తంగా అన్ని పార్టీ కార్యాలయాల్లో జరుగుతున్నాయని గుండ మల్లేష్ నాటి నుండి తుదిశ్వాస వరకు బడుగు బలహీన పేద వర్గాల ప్రజల కోసం అలుపెరుగని పోరాటం చేశారని గుండా మల్లేష్ మన మధ్యలో లేకపోవడం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నే కాదు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి తీరని లోటుగా ఏర్పడతా ఉన్నది, 1983,1985 1994 కొత్తగా ఏర్పడిన బెల్లంపల్లి నియోజకవర్గంలో ఒకసారి మొత్తంగా నాలుగు సార్లు ఎమ్మెల్యే గెలిచిన గుండా మల్లేష్ భూమిలేని వారికి భూమి ఇచ్చి ఇల్లు లేని వరకు ఇండ్లు పంచినారు ప్రస్తుత రోజుల్లో సర్పంచ్ గా కౌన్సిలర్ గా గెలిచిన వాళ్లే కోట్లకు పరిగెత్తుతుంటే నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గుండా మల్లేష్ అవినీతికి తావు లేకుండా నిస్వార్ధంగా ప్రజా శ్రేయసుకు పాటుపడినటువంటి గుండా మల్లేష్ ఆదర్శంగా తీసుకొని పార్టీ శ్రేణులు కూడా నిస్వార్ధంగా ప్రజా ప్రయోజనాలపై పాటుపడాలని వారన్నారు, ఈ కార్యక్రమంలో కామెర మల్లయ్య మాజీ ఎంపీపీ, బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, మహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు గుండా సరోజ, జిల్లా అధ్యక్షులు బొల్లం సోని, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్, పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్ బికేఎంయు జిల్లా కార్యదర్శి గుండా చంద్ర మాణిక్యం, డి హెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు డిఆర్ శ్రీధర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు రత్నం రాజం, అంకుశం సీనియర్ నాయకుడు మూల శంకర్ గౌడ్, బెల్లంపల్లి పట్టణ కౌన్సిల్ సభ్యులు బండారి శంకర్, శనిగారపు రాజేందర్,స్వామి దాస్,రత్నం ఐలయ్య, ప్రభుదాస్, గుండ ప్రశాంత్ గుండా శంకర్ , గోలేటి రాయలింగు, కే తిరుపతి, బియ్యాల పద్మ, బూర్ల సమ్మయ్య, లక్ష్మి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలి

**కాసిపేట, అక్టోబర్ 13(మనంన్యూస్):** సిపిఐ పార్టీ మాజీ శాసన సభపక్ష నాయకులు, సిపిఐ జాతీయ నాయకులు దివంగత గుండా మల్లేశ్ ఉద్యమ స్ఫూర్తిని నాయకులు, కార్యకర్తలు పొందాలని కాసిపేట సీపీఐ మండల కార్యదర్శి దాగం మల్లేశ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన మల్లేశ్ 5వ వర్ధంతి కార్యక్రమంలో నాయకులు పాల్గొని మాట్లాడారు, నాలుగు దశాబ్దాల తన రాజకీయాల్లో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ గా, అన్ని వర్గాల ప్రజలు, సింగరేణి కార్మికుల సమస్యల కోసం జరిగిన ఆందోళనలో పాల్గొన్నారని, నాయకత్వం వహించారని గుర్తు చేశారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో శాసన సభ పక్ష నేత గా అసెంబ్లీ లో గళం వినిపించిన నాయకులనీ కొనియాడారు. ఆయన లేక పోయిన ఆయన పోరాట స్ఫూర్తి, త్యాగం ప్రజల మదిలో నుండి చెరిపివేయలేనిదని అన్నారు. అంతకు ముందు మల్లేశ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాడి పోషం, హనుమంత రావు, సర్వేషం,రాజలింగు,శంకర్,సత్తయ్య, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పోషణ మాసంలో ప్రీ - స్కూల్ పిల్లలకు ఆటల పోటీలు



**జగిత్యాల అక్టోబర్ 13( మనం న్యూస్ ):** పోషణ మాసంలో ప్రీ - స్కూల్ పిల్లలకు జిల్లా కేంద్రం లో ఆటల పోటీలు, వ్యాస రచన పోటీలనుజగిత్యాల సీడీపీవో అడ్వ్యరములో నిర్వహించారు. ఈ సందర్భంగా చింతకుంటవాడ,ఖిలగడ్డ,గణేశ్నగర్ అంగన్వాడి కేంద్రాలలో పోషణ మాసంలో భాగంగా ప్రీస్కూల్ పిల్లలకు ఆటల పోటీలు తాడు కింద దూరడం గీత పై నడవడం పిల్లలు బుట్టలో బంతి విసరడం లాంటి ఆటలు నిర్వహించడం జరిగినది దీనిలో భాగంగా పిల్లలకు శారీరక అభివృద్ధి మానసిక అభివృద్ధి, మెదో వికాస అభివృద్ధి,చిన్న కండర అభివృద్ధి,పెద్దకండరాల అభివృద్ధి మరియు పిల్లలు వారి వంతు వచ్చే వరకు వేచి చూడడం పిల్లలు కలిసి మెలిసి ఆడుకోవడం జరుగుతుంది పిల్లలు సంఘంలో భయము అనేది లేకుండా కలిసి ఉండడం నేర్చుకుంటారు ఏకాగ్రత వుంటుంది పిల్లలుఅలోచన శక్తి పెంచుకుంటారు శరీర దృఢత్వాన్ని కలిగి వుంటారు ఆటల వల్ల పిల్లలకు చాలా లాభాలు కలుగుతాయి అని చెప్పడం తల్లులకు చెప్పడం జరిగినది న్యూ హైస్కూల్ లో పిల్లలకు మీరు తినే ఆహారం మీ పెరుగుదల అనే అంశము పైన వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగినది వీరిలో ప్రథమ బహుమతిజూనేర 8వతరగతి రెండవ బహుమతి షెయిస్త సుల్తానా 8వ తరగతి ప్రధానోపాధ్యాయులు లక్మ రెడ్డి గారి చేతుల మీదుగా ఇప్పించడం జరిగినది . ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, వారి సిబ్బంది అంగన్వాడీ టీచర్స్ లక్ష్మి జ్యోతి ఇంద్రజ అరుణ అంగన్వాడి పిల్లలు తల్లిదండ్రులు స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలు, నిరుపేదలకు దహన సంస్కారాలు నామ మాత్ర రుసుముతో నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించిన భారత్ సురక్ష సమితి సభ్యులు



**జగిత్యాల, అక్టోబర్ 13(మనం న్యూస్):** పేదలకు,నిరుపేదలకు నామమాత్ర ఫీజు ఒక రూపాయితో పట్టణ మున్సిపల్ ఆధ్వర్యంలో దహన సంస్కారాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కు భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు ఆధ్వర్యం లో ప్రజావాణిలో వినతి పత్రం అందించారు. సమీకత కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో భారత్ సురక్ష సమితి జిల్లా శాఖ ఆధ్వర్యంలో పేదలు మరియు నిరుపేదలు దహన సంస్కారాలు నిర్వహించాలంటే 10 నుంచి 15 వేల రూపాయలు కేవలము కాల్చే కట్టెలకే ఖర్చవుతుంది. దీనికి తోడు దహన సంస్కారంలో సహాయపడే ఇతరులు పెద్ద మొత్తంలో డిమాండ్ చేయటం వల్ల చనిపోయిన వ్యక్తి కుటుంబం మీద పెద్ద మొత్తంలో భారం పడుతుందని చివరకు అప్పులు చేయాల్సి వస్తుందని కాబట్టి వేములవాడలో 101 రూపాయల తో సిరిసిల్లాలో 200 రూపాయలతో కరీంనగర్ లో రూపాయికే ఆయా మున్సిపాలిటీలు దహన సంస్కారాలు నిర్వహిస్తున్నట్టుగా జగిత్యాల పట్టణంలో కూడా నామమాత్ర ఫీజు ఒక్క రూపాయితో మునిసిపల్ ఆధ్వర్యంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమార్పించారు. సానుకూలంగా కలెక్టర్ స్పందించటంతో నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ వారికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అఇఖి రాజు, చిట్ల గంగాధర్, వేముల దేవరాజం, బాసెట్టి ప్రభాకర్, నరేందుల శ్రీనివాస్, కొత్తకొండ బాలన్న, ఆర్ఎస్ఎస్ వీరన్న, దొనఖండ్ల రాజేశ్వరరావు, ఎడమల వెంకట్ రెడ్డి, బండారి మల్లికార్జున్, బొందుకూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్య భారత్ మల్టీమీడియా ఆసుపత్రి ప్రారంభోత్సవం







### పాల్గొని శుభాకంక్షలు తెలిపిన ఐజేయూ సభ్యులు

**మెట్‌పల్లి, అక్టోబర్ 13 (మనం న్యూస్ ):** పట్టణానికి చెందిన నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్, బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ రఘు. హైదరాబాదులో నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించి ప్రారంభించిన. ఆరోగ్య భారత్ మల్టీమీడియా ఆసుపత్రి ప్రారంభోత్సవానికి. సోమవారం పట్టణంలోని టియు డబ్ల్యూజే( ఐజేయు ) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్, ఉపాధ్యక్షుడు అప్రోజ్, ఈసీ మెంబర్ మహేందర్, జగిత్యాల జిల్లా ( ఐజేయు) ఈసీ నెంబర్ సాజిద్ పాషాలు హాజరయ్యారు. అనంతరం నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ డాక్టరు రఘుకు శుభాకాంక్షలు తెలిపారు.

## రాజన్న ఆలయం అభివృద్ధిని అడ్డుకుంటున్న బీజేపీ,బిఆర్ఎస్



**తంగళ్ళపల్లి అక్టోబర్13(మనం న్యూస్):** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రజా ప్రభుత్వానికి పాలాభిషేకం చేసినా కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రవీణ్ జెకె టోనీ. వేములవాడ రాజన్న ఆలయంపై రాజకీయం చేయవద్దు,ఆలయాన్ని రాజకీయ వేదికగా మార్చవద్దు. రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తే ఎందుకు బీజేపీ నాయకులు అడ్డుకుంటున్నారు. అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో భక్తులకు దర్శనం ఎలా సాధ్యం. హిందూ ధర్మం అనే గొప్పగా చెప్పుకునే వారు హిందూ దేవాలయం అభివృద్ధి చెందితే ఓర్వలేకపోతున్నారు. బీసీ నాయకుడు రాజన్న ఆలయం ను అభివృద్ధి చేస్తే మీకు నచ్చడం లేదా. పదేళ్లుగా బీజేపీ,బిఆర్ఎస్ రెండు ప్రభుత్వాలు రాజన్న గుడి నీ ఎందుకు అభివృద్ధి చేయలేక పోయారు అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ తో పాటు మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నేరల నరసింగం గౌడ్,డైరెక్టర్స్, మండల కమిటీ నాయకులు,ప్రజా ప్రతినిధులు,గ్రామ శాఖ అధ్యక్షులు,నాయకులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే మా లక్ష్యం



### నేరెళ్ల ప్యాక్స్ చైర్మన్ భాస్కర్ గౌడ్

**తంగళ్ళపల్లి, అక్టోబర్13(మనం న్యూస్):** రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోళ్ళ సెంటర్లో అన్ని ఏర్పాట్లు నేరాళ్ల పాక్స్ పరిధిలోని జిల్లెళ్ళ నేరళ్ల చిన్న లింగపూర్ గ్రామాల్లోని వడ్ల కొనుగోలు కేంద్రాలను పాక్స్ ఛైర్మెన్ కోడూరి భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రారంభించిన డైరెక్టర్లు, రైతులు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్స్ అనిల్ రెడ్డి,రాజిరెడ్డి,గణేష్ గౌడ్,రవీందర్ రావు,నారాయణ గౌడ్,పొన్నాల కిషన్,ఏఎంసి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,లింగారెడ్డి,రవి,శ్రీనివాస్ గౌడ్,పాక్స్ సిబ్బంది,రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# వంతెన నిర్మాణం చేపట్టాలని కలెక్టర్‌కు వినతి




**జమ్మికుంట, అక్టోబర్ 13 (మనం న్యూస్):** జమ్మికుంట మండలం మడిపల్లి హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామాల మధ్య గతంలో రైల్వే గేట్ పైన ఆర్ఓబి వంతెన కోసం రైల్వే అధికారులు వేసిన ప్లానింగ్ ప్రకారమే వంతెన నిర్మాణం చేపట్టాలని కోరుతూ మడిపల్లి గ్రామస్తులు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మడిపల్లి గ్రామస్తులు మాట్లాడుతూ... మడిపల్లి 18 ఉ గేటు ఆర్ఓబి వంతెనకు సంబందించిన విషయంలో రైల్వే అధికారులు ముందు సర్వే చేయించిన ప్లానింగ్ ఎవరికి ఎక్కువగా నష్టం కలుగకుండా పాతదారిలోనే ప్లానింగ్ చేశారని అన్నారు. కొందరు వ్యక్తులు తమ స్వలాభం కోసం కావలని ఆర్ఓబి వంతెన నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారని అన్నారు. మడిపల్లి చెల్పూర్ గ్రామల రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని గతంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మడిపల్లి, చెల్పూర్ గ్రామాల మధ్య సుమారు రూ.5 కోట్లతో తార్ రోడ్డు మరియు రెండు గ్రామాల మధ్య వాగు మీద సుమారు రూ.2 కోట్లతో వంతెన నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఈ గ్రామాలు ప్రజలే కాకుండా ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లి, లక్ష్మాజిపల్లి, కనగర్తి, జమ్మికుంట మండలం మడిపల్లి, అంకుషాపుర్ గ్రామ ప్రజలు హుజురాబాద్ కరీంనగర్ కు ఈ రోడ్ మార్గనే ప్రయాణం చేస్తారని అన్నారు. మడిపల్లి, చెల్పూర్ గ్రామ రైతులకు కాస్తు భూములు ఉన్నవని, రైతులు నిత్యం వ్యవసాయ భూముల కోసం గేటు అటు ఇటు దాటుతూ పనులు చేసుకుంటారని అన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా ఆర్ఓబి వంతెన నిర్మాణం చేపట్టేలా చూడాలని జిల్లా కలెక్టర్ ను ప్రజావాణిలో కోరినట్లు చెప్పారు.

# ఘనంగా గుండా మల్లేష్ 5వ వర్ధంతి

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 13, (మనం న్యూస్ ):** రామకృష్ణాపూర్ లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సోమవారం అమరజీవి గుండా మల్లేష్ 5వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హుండామరేష్ చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాసులు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. తన జీవితకాలం పూర్తిగా ప్రజా ఉద్యమాలతో గడిచిందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం, సింగరేణి కార్మికుల హక్కుల సాధన కోసం జరిగిన ఉద్యమాల్లో పెద్దన్న పాత్ర పోషించారని పేర్కొన్నారు. బూటకపు ఎన్కౌంటర్లకు వ్యతిరేకంగా పోరాడారని, తెలంగాణ ఉద్యమంలో శ్రీకృష్ణ కమిటీకి తెలంగాణ రాష్ట్రం ను ఎలాంటి షరతులు లేకుండా ప్రకటించాలని డిమాండ్ చేశారు. నిజాయితీకి మారుపేరు ఉండ మల్లేష్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌలు, కాదండి సాంబయ్య, ఎగుడ మొండి నాయకులు మద్దెల శంకర్, బోయపోతుల కొమురయ్య, తోకల రాజన్న, కుర్మ రమేష్, గుడిసెల గురువయ్య, పోలవేన చందర్, తదితరులు పాల్గొన్నారు.




# జగిత్యాలలో దొంగల బీభత్సం

### 7 తులాల బంగారం , 10 తులాల వెండి ఆభరణాలతో పాటు

### రూ.2లక్షల 70 వేల నగదు, ఒక బైకు మాయం



**జగిత్యాల, అక్టోబర్ 13 (మనం న్యూస్):** జగిత్యాల అర్బన్ గ్రామం ధరూర్ లో ఆదివారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. తాళం వేసి ఉన్న ఐదు ఇండ్లలో చొరబడి సుమారు 7 తులాల బంగారం, 10 తులాల వెండి ఆభరణాలతోపాటు రూ.2లక్షల 70 వేల నగదు, ఒక బైకును అపహరించినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సీసీ కెమెరాను పరిశీలిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పామాయిల్ సాగుకు రైతులు ముందుకు రావాలి



**కాల్వ శ్రీరాంపూర్ మనం న్యూస్ అక్టోబర్ 13:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం, శ్రీరాంపూర్ గ్రామ శివారులలో సాగుచేస్తున్నటువంటి, పామాయిల్ , కూరగాయల, పసుపు తోటలను పరిశీలిచారు.

ఉద్యానవన శాఖ నుండి పామాయిల్ సాగు,బిందు సేద్య పరికరాలు అన్నీ రకాల పండ్ల తోటలకు,కూరగాయల సాగు చేసుకునే రైతులకు సబ్సిడీ ఉందని మండల ఉద్యానవన విస్తరణ అధికారి బి. రాము అన్నారు. ముఖ్యంగా పామాయిల్ సాగు చేసే రైతులు సరియైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాదించాలన్నారు.ఈ సందర్భంగా కూరగాయలు, పండ్ల తోటలు, పామాయిల్ సాగు చేసుకునే రైతులకు బిందు సేద్యం సబ్సిడీ ఉందన్నారు. ఆసక్తిగల రైతులు పట్టాదారు పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా జిరాక్స్, ఒక ఫొటోతో మీ మండల వ్యవసాయ కార్యాలయం లో లేదా, మీకు అందుబాటు లో ఉన్నా రైతువేదికకు వెళ్లి ఏఈవోకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.మీకు ఏదైనా ఉద్యానవన శాఖ సబ్సిడీ ల సమాచారం కోసం బి. రాము 8919896772 సంప్రదించలన్నారు.వారితో పాటు ముస్కె మధుకర్,చీర్లంచ రమేష్, తిరుపతి, వెంకటేష్, యాదగిరి చాలా మంది రైతులు ఉన్నారు.

## రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కల తొలగింపు

**జమ్మికుంట, అక్టోబర్ 13 (మనం న్యూస్):** జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ రైల్వే స్టేషన్ నుండి గ్రామానికి వెళ్లే దారికి ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగి రాత్రి వేళలో ఆ దారి గుండా వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రైల్వే స్టేషన్ కి వెళ్లే ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షులు రాచపల్లి రాజకుమార్ సమస్యను గ్రామ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లాడు. వెంటనే స్పందించిన గ్రామ కార్యదర్శి సోమవారం గ్రామపంచాయతీ సిబ్బందితో రహదారికి ఇరువైపు ఉన్న పిచ్చి మొక్కలను తొలగించే పనులను చేపట్టారు.



# భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

## -జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, అక్టోబర్ 13 (మనం ప్రతినిధి):** ప్రభుత్వం చేపట్టిన భూభారతి చట్టంలో భాగంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో భూ సంబంధిత సమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కారం పరిష్కరించడం పై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని జన్నారం మండలం మహమ్మదాబాద్ గ్రామానికి సంబంధించిన భూ సమస్యను అతి తక్కువ సమయంలో పరిష్కరించినందుకు గాను సంబంధిత గ్రామస్తులు సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించి మొక్కను అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల సంబంధిత దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులు, మొఖా, సర్వే నెంబర్లు ఇతర పూర్తి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని, ఇందు కొరకు రాజస్వ మండల అధికారి, తహసిల్దార్, ఆర్.ఐ. లతో బృందాన్ని ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మిస్సింగ్ సర్వే నెంబర్, ప్రాంతాల మార్పు, ప్రభుత్వ భూములు, సాదాబైనమా, అటవీ భూములు, హద్దుల నిర్ధారణ, ఇతర భూములకు సంబంధించి భూ భారతి కార్యక్రమంలో పొందిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. భూ వివాదాలపై న్యాయస్థానం కంటే ముందు తమను సంప్రదిస్తే సమగ్ర విచారణ జరిపి అసలైన పట్టదారులకు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని, న్యాయస్థానాలలో కొనసాగుతున్న భూ వివాదాలకు సంబంధించిన కేసులపై ఎలాంటి చర్యలు తీసుకోబడవని తెలిపారు. జన్నారం మండలం మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన 457 ఎకరాలకు సంబంధించిన 170 కుటుంబాలు దాదాపు 100 సంవత్సరాలుగా భూ సమస్యలతో బాధపడుతున్నారని, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి సమస్యను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఏట మధుకర్ కుటుంబాన్ని పరామర్శించనున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు

**వేమనపల్లి, అక్టోబర్ 13, (మనం న్యూస్ ):** మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఏట మధుకర్ కుటుంబాన్ని పరామర్శించడానికి నేడు మంగళవారం రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు, బిజెపి బృందం మధ్యాహ్నం 12 గంటలకు తన నివాసం నీల్వాయి గ్రామానికి రానున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ తెలిపారు. ఏటా మధుకర్ కుటుంబాన్ని పరామర్శించి, రామగుండం సిపి కార్యాలయంలో సిపిని కల్వనున్నట్లు తెలిపారు.




# పండగలా జననేత పిఎస్ఆర్ జన్మదిన వేడుకలు

**వెల్గటూర్,అక్టోబర్ 13(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాస రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఉమ్మడి వెల్గటూర్ మండల వ్యాప్తంగా పొనుగోటి అభిమానులు పలువురు ప్రజాప్రతినిధులు, పలు గ్రామాల్లో యువత కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.అన్నదానం రక్తదానం నిర్వహించిన అభిమానులు పొనుగోటి జన్మదినోత్సవాన్ని పురస్కరించుసుకొని కరీంనగర్ లోని మాతా శిశు ఆసుపత్రిలో పొనుగోటి అభిమాని దీకొండ రాజు అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కరీంనగర్ తో పాటు జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలో పలువురు అభిమానులు రక్తదానం,రోగులకు పండ్ల పంపిణీ చేశారు.మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో నిరుపేద కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ చేశారు.

# విద్యార్థులకు బుక్స్,పెన్సిల్ పంపిణీ



**కోరుట్ల అక్టోబర్ 13 (మనం న్యూస్) :** ప్రాథమిక పాఠశాల యస్ ఆర్ యస్ పి క్యాంప్ గడి కల్లూరు రోడ్ కోరుట్ల యందు సోమవారం నాలుగవ తరగతి విద్యార్థి నాంపల్లి రజనీ వెంకటేశ్వర ప్రసాద్ దంపతుల కుమారుడు నాంపల్లి మణికంఠ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు స్వీట్స్, బుక్స్, పెన్సిల్ టేబుల్ బుక్స్ పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు పేద విద్యార్థులు ఉంటారని కావున ఏ వేడుక సందర్భంలో నైనా చదువుకు ఉపయోగ పడేలా వస్తువులు ఇచ్చినట్లయితే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని, విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. మీరిచ్చే చిన్న కానుక వారికి ఎంతో ఉపయోగపడుతుంది అని ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్ణ చందర్,ధన లక్ష్మి, సుమలత, సరస్వతి, మాధవి,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు..

# ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ ఓరియంటేషన్ డే




## లక్ష్యంతో చదివితే విజయం వరిస్తుంది

## విద్యాసంస్థల ఫౌండర్ చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి అక్టోబర్ 13,(మన న్యూస్) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల సెమినార్ హాల్లో ఎంబీఏ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ట్రినిటీ విద్యాసంస్థల ఫౌండర్,చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.విద్యార్థులు మేనేజ్మెంట్ ఎడ్యుకేషన్ వైపు అడిగేయడం శుభసూచికమని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలను ఎంచుకోవడం ఒక తెలివైన నిర్ణయమని కళాశాల ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించడం కొరకు ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ గత 40 సంవత్సరాలుగా మారుమూల ప్రాంతంలో చదువుతున్న విద్యార్థులకు సేవలందిస్తూ ఎందరో మంది విద్యార్థుల జీవితాలను స్థిర పడే విధంగా కృషి చేశామన్నారు.విద్యార్థులు మొదటి రోజు నుండే ఒక లక్ష్యం ఏర్పరచుకొని ఎప్పటికప్పుడు నూతన సాంకేతికతను నేర్చుకుంటూ క్రమశిక్షణతో చదివి ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా ముందుకు వెళ్లాలన్నారు. ఇప్పుడున్న తరుణంలో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని తల్లిదండ్రులు విద్యార్థుల యొక్క చదువు పట్ల ఎప్పటికప్పుడు గమనిస్తూ విద్యార్థులను సక్రమమైన మార్గంలో ఉంచేట్టు తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు.కళాశాల లో 15 సంవత్సరాల పైగా అనుభవం కలిగిన అధ్యాపకులచే విద్యార్థులకు బోధన అందిస్తూ విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా కార్యక్రమాల రూపొందిస్తూ ప్రాక్టికల్ నాలెడ్జ్ అందించే విధంగా సెమినార్స్,ఇండస్ట్రియల్ విజిట్స్,క్యాంపస్ ప్లేస్మెంట్స్ కాన్ఫెన్సెస్ లాంటివి విద్యార్థులు అందిస్తున్నామన్నారు.మా కళాశాల పై నమ్మకం ఉంచి కళాశాలలో సీట్ పొందిన విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఫౌండర్ చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి,డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్,ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేషన్,ఏవో సురేష్,రాజిరెడ్డి,చొప్పరి వంశీ,ఎంబీఏ విభగదిపతి డాక్టర్ ఆరిఫ్,డాక్టర్ రామ్మోహన్ రెడ్డి,సీనియర్ ఆధ్యాపకులు పర్శ రమేష్,శ్రీలత,సాయి శ్రావణి, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు కాలానికనుగుణంగా బోధించాలి

## -ఏం ఈ ఓ శైలజ




**లక్షెట్టిపేట, అక్టోబర్ 13(మనంన్యూస్):** ఉపాధ్యాయులు మారుతున్న కాలానికను గుణంగా నూతన బోధన పద్ధతులను అవలంభించాలని మండల విద్యాధికారి శైలజ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల సాంఘిక సంక్షేమ పాఠశాల / కళాశాల లో జన్నారం,దండేపల్లి, లక్షెట్టిపేట మండలాల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సృజనత్మాకత తో కూడిన బోధన పద్ధతులు విద్యార్థులకు జీవితాంతం గుర్తు ఉంటాయని, ఉపాధ్యాయులు ఆ దిశగా ఆలోచించాలని సూచించారు. ముఖ్యంగా ఫిజికల్ సైన్స్ లో బోధన ప్రమాణాలు ఎంతో అవసరమని ఆమె వివరించారు. ఏ బుక్ ఆన్ డిజిటల్ లీటరసీ గురించి మూడు రోజులు ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు సమాజంలో వస్తున్నా మార్పులకనుగుణంగా తమను తాము మలచుకోవాలని హితబోధ చేశారు. గురుకుల పాఠశాలలో అన్ని సౌకర్యాలతో కూడిన కంప్యూటర్ ల్యాబ్ లో శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ రమ కళ్యాణి, ఎస్ ఆర్పీ లు రాజన్న, అంజన్న, ఆర్పీ లు ఏం శ్రీనివాస్,ఎన్ శ్రీనివాస్, రాజేందర్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణలో హోమియోపతి వైద్యం ఉత్తమం



## -జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, అక్టోబర్ 13 (మనం ప్రతినిధి):** దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణలో హోమియోపతి వైద్యం మెరుగైనదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ ఆయుష్ పథకం క్రింద ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా హోమియోపతి వైద్య శిబిరంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికా డా. అనిత, వైద్య శిబిరం ఇంచార్జ్ డా. స్పందనలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతీయ వైద్య విధానం ఎన్నో దేశాలకు ఆదర్శంగా నిలిచిందని, దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రణలో హోమియోపతి మెరుగైన వైద్య విధానం అని తెలిపారు. ఆయుర్వేదం, యునాని, అల్లోపతి లాంటి అనేక ప్రత్యామ్నాయ వైద్య విధానాల ద్వారా వ్యాధులను నియంత్రించవచ్చని, మధుమేహం, రక్తపోటు, ఇతర దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణలో హోమియోపతి మెరుగైన ఫలితాలను ఇస్తుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా జాతీయ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. హోమియోపతి వైద్యం తక్కువ ఖర్చుతో కూడుకుందని, మందుల వినియోగం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని తెలిపారు. మీడియా ద్వారా ప్రజలందరికీ అవగాహన కల్పించి శిబిరాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణికి 271దరఖాస్తులు

**కరీంనగర్ అక్టోబర్ 13(మనం ప్రతినిధి):** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. 271 అర్జీలు రాగా సత్వర పరిష్కారం కోసం వాటిని వివిధ శాఖల అధికారులకు బదిలీ చేశారు. పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మునిసిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులపై అవగాహన

**హెచ్ పి పి బి రవళి**



**కోరుట్ల అక్టోబర్ 13 (మనం న్యూస్):** కోరుట్ల మున్సిపల్ ఆరవ వార్డులోని ప్రభుత్వ ఏఐఎం సబ్ సెంటర్ లో ఐలాపూర్ ప్రభుత్వ హాస్పిటల్ లో సోమవారం సీజనల్ వ్యాధులపై సూపర్వైజర్ ధనుంజయ్ భూషణ్ ల నేతృత్వంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సోమవారం హాస్పిటల్ లో రోగులకు స్క్రీనింగ్ పరీక్ష కౌన్సిలింగ్ నిర్వహించామన్నారు. వాతావరణ పరిస్థితులు మారినప్పుడు ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ప్రస్తుతం వేడి నుండి చలి తీవ్రత ఎక్కువ అవుతున్నందున ప్రజలు బయటకు వెళ్ళేటప్పుడు ఉన్ని వస్త్రాలు ధరించాలని, ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని అలాగే 45 సంవత్సరాలు దాటిన వారు నిరంతరం వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తిన సమీపంలోని ప్రభుత్వ హాస్పిటల్ ను సంప్రదించి తగు చికిత్సలు పొందాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి, పి బి రవళి ఏఎన్ఎం దేవేంద్ర, సరోజ, ఆశా వర్కర్లు పద్మ, సత్య, మమత, నీరజ తదితరులున్నారు.

# ప్రమాదవశాత్తు యువకుడు మృతి



**మంథనిఅక్టోబర్13 (మనంన్యూస్):** ప్రమాదవశాత్తు గోదావరి నది నీటిలో మునిగి యువకుడు మృతి చెందిన సంఘటన మంథని మండలం ఖానాసాయి పేటలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని ఓ రైతుకు సంబంధించిన నీటి మోటర్ గోదావరి నదిలో మునిగిపోగా,ఆ రైతు గ్రామంలోని యువకుల సాయం తీసుకున్నారు. దాంతో యువకులు నీటి మోటర్ వెలికి తీసే ప్రయత్నంలో గ్రామానికి చెందిన గావిడి సూర్య (27)ప్రమాదవశత్తు లక్ష్మీ (ఎల్ మడుగు) మడుగులో పడి మృతి చెందాడు.అంతకుముందు విషయం తెలుసుకున్న మంథని ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ సిబ్బంది,స్టేషన్ ఫైర్ ఆఫీసర్ శివ శంకర వరప్రసాద్,ఫైర్ మెన్ శ్రావణ్ కుమార్,డ్రైవర్ ఆపరేటర్ చందర్, నాగరాజు,లక్ష్మీ మడుగు చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టి సాయంత్రం మృతదేహాన్ని మడుగులో నుండి వెలికి తీశారు.యువకుడి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న మంథని పోలీసులు సంఘటన స్థలము చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మానేరు వాగునుండి ఇసుకను ఆక్రమంగా రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లు పట్టివేత



**మంథని, అక్టోబర్13 (మనంన్యూస్):** మంథని మండలంలో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా గోపాల్ పూర్ మానేరు నది నుండి ఇసుకను క్రమంగా రవాణా చేస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్ మంథని పోలీసులు పట్టుకున్నారు. అక్కేపల్లికి చెందిన వేల్పుల అశోక్, గోపాల్ పూర్ కు చెందిన అక్కపాక శశి కుమార్, మంథనికి చెందిన రాచర్ల నాగరాజు,ఖమ్మంపల్లికి చెందిన పర్ష.ఓదెలు, పొన్నాల సురేష్,కటకం సదయ్యలపై కేసు నమోదు చేశారు. ఎవరైనా కూడా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమ రవాణా చేసినట్లయితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని మంథని ఎస్సై రమేష్ హెచ్చరించారు.

# రామగిరి మండలంలో పోషణ మాసం కార్యక్రమం

**రామగిరి, అక్టోబర్ 13 (మనం న్యూస్):** రామగిరి మండలంలోని రాజాపూర్ గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్ ఉగ్గే మంగ సమన్వయంతో పోషణ మాసం సందర్భంగా మిల్లెట్స్ (సిరిధాన్యాలు) పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, ఆరు నెలలు నిండిన శిశువులకు అన్నప్రాశన, మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సిరిధాన్యాల వినియోగం ద్వారా తల్లి - శిశు ఆరోగ్యం మెరుగుపడుతుందని, కుటుంబంలో పోషకాహారం అందరికీ అందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ రజిత, ఆర్బీ ఎస్కే డాక్టర్ కుమార్, రాహు, అంగన్వాడీ టీచర్లు మరియు తల్లులు పాల్గొన్నారు.



# శాతవాహన బ్రీడింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఇద్దరి కూలీల ఘర్షణ

## మొదటి అంతస్తు నుంచి కింద తోసేయడంతో యువకుడు మృతి

## ఘటనా స్థలాన్ని పరిశీలించిన సీఐ సదన్ కుమార్



**చిగురుమామిడి, అక్టోబర్ 13 (మనం న్యూస్):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ములకనూరు గ్రామ శివారులోని శాతవాహన బ్రీడింగ్,హెచ్ ఆర్ ఎస్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్మాణంలో భాగంగా పక్క రాష్ట్రాలకు చెందిన ఇద్దరు కూలీలు ఘర్షణపడిన ఘటనలో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయిన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. చిగురుమామిడి ఇన్చార్జ్ ఎస్ఐ స్వాతి తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమ్ బెంగాల్ కు చెందిన దాసో సొరెన్(33),ముస్లిం ఖాన్(35) అనే ఇద్దరు యువకులు రాత్రి పదిన్నర గంటల సమయంలో మొదటి అంతస్తులో డబ్బుల గురించి గొడవపడుతు ఇద్దరూ ఘర్షన పడుతుండగా దాసో సోరెన్ ను ముస్లిం ఖాన్ అనే యువకుడు కిందికి తోసేసాడు.దీంతో తలకు తీవ్ర గాయం కావడంతో నగర్ ఆస్పత్రికి తరలించగా అక్కడ మృతి చెందినట్లు ఎస్ఐ స్వాతి తెలిపారు.సూపర్వైజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు. సమాచారం తెలుసుకున్న తిమ్మాపూర్ సిఐ గడ్డం సదన్ కుమార్ హుటాహుటిన కంపెనీ వద్దకు చేరుకొని ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకొని, ఘటన స్థలాన్ని పరిశీలించారు.ఈ కంపెనీలో గతంలో సైతం మరొకరు క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. ఇక్కడ పనిచేస్తున్న ఒక రాష్ట్రాలకు చెందిన కూలీలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోగా,వారికి మద్యం అలవాటు చేసి వారితో రాత్రింబవళ్లు పని చేయించుకుంటున్నారని అక్కడి స్థానికులు చెబుతున్నారు.

# మంథనిలో రూ.40కోట్లతో ఏటీసీ సెంటర్ ఏర్పాటు



## పుట్టపాకలో శ్రీపాద స్మారక బస్ షెల్టర్ ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

**మంథనిఅక్టోబర్13 (మనంన్యూస్):** గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి కల్పించేందుకు మంథనిలో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ను 40 కోట్లతో ఏర్పాటు చేయబోతున్నామని ఐటి, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం సాయంత్రం మంథని మండలం పుట్టపాక గ్రామంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్- రమాదేవి దంపతులు తమ సొంత నిధులతో నిర్మాణం చేసిన స్వర్గీయ మాజీ స్పీకర్ శ్రీపాదరావు స్మారక బస్ షెల్టర్ ను ఐటీ,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐటీ, పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ తో నిరుద్యోగ యువతకు ఉపాధి దొరుకుతుందని అన్నారు.ఇందులో చదువుకునే విద్యార్థులకు వారి కుటుంబం పై భారం పడకుండా రూ.2వేల స్టైఫండ్ ఇస్తామన్నారు. గ్రామీణ యువతకు ఉపాధి కల్పించేందుకు ఎంతోమంది పారిశ్రామికవేత్తలతో మాట్లాడి ముందుకు తాగుతున్నామన్నారు. మహబూబ్ పల్లి నుంచి తోటగోపయ్యపల్లి వయా లక్ష్మీపూర్ కు రైతుల సౌకర్యార్థం రోడ్డు నిర్మించాలని కొత్త శ్రీనివాస్-రమాదేవి దంపతులు అడిగిన వెంటనే 2028 లోగా రోడ్డు నిర్మించి ఓట్లు అడుగుతానని శ్రీధర్ బాబు వాగ్దానం చేశారు. పుట్టపాక గ్రామంలో గల్లి గల్లి కి సిమెంట్ రోడ్లు, చేతి పంపులు,నల్లాలు గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పుట్టపాక నుంచి మహబూబ్ పల్లి బీటీ రోడ్డు వేయడం జరిగిందన్నారు. పుట్టపాకలో బస్సు షెల్టర్ ను ప్రారంభించడానికి వచ్చిన మంత్రి శ్రీధర్ బాబుకు ఈ ప్రాంత ప్రజలు నీరాజనం పలికారు.ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి ఘన స్వాగతం పలికారు. సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మంత్రి శ్రీధర్ బాబుకు పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. ముందుగా శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాలర్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న,టీజీఈఆర్సి సలహాదారు శశిభూషణ్ కాచే,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్,మాజీ ఏఎంసీ చైర్మన్ ఆజీంఖాన్, మాజీ ఎంపీపీ కొండ శంకర్, సింగిల్ విండో డైరెక్టర్లు కొత్త శ్రీనివాస్, పెద్దిరాజు ప్రభాకర్,రావికొటి సతీష్ కుమార్,కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు,నాయకులు పేరవేనలింగయ్య,శ్రీరాంబట్ల శ్రీనివాస్,శ్రీపతి బానయ్య,జనగామ నర్సింగరావు,సేగ్గం రాజేష్,వోడ్నాల శ్రీనివాస్,సాధుల శ్రీకాంత్, చాట్లపల్లి సంతోష్,ఎడ్ల శ్రావణ్, కన్నూరి సుదర్శన్, సవాయిగణేష్,అయిలి శ్రీనివాస్ హుసేన్ భీ, ఆరెల్లి కిరణ్ గౌడ్, రేపాక శ్రీకాంత్,ఆర్డీవో సురేష్ ఎమ్మార్వోకుమారస్వామి ,ఆర్టీసీ డిఎం, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐఎంఏ అధ్యక్షుడిగా డాక్టర్ కన్నెబోయిన తిరుపతి



**జమ్మికుంట, అక్టోబర్ 13 (మనం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని సురక్ష ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ కన్నెబోయిన తిరుపతి సోమవారం ఐఎంఏ హుజురాబాద్, జమ్మికుంట మండలాల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హుజురాబాద్, జమ్మికుంట మండలాలకు సంబంధించిన ఎన్నికలను సోమవారం ఎన్నికల అధికారి డాక్టర్ రామలింగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా డాక్టర్ తిరుపతి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. కార్యదర్శిగా డాక్టర్ శ్రీనివాస్, కోశాధికారిగా డాక్టర్ విద్యాసాగర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఐఎంఏ హుజురాబాద్, జమ్మికుంట మండలాల అధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ తిరుపతి మాట్లాడుతూ... వైద్య వృత్తిలో పనిచేస్తున్న వైద్యుల సమస్యల పరిష్కారంతో పాటు, తమ వద్దకు వివిధ ఆరోగ్య సమస్యలతో వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన తోటి వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఐఎంఏ అధ్యక్షుడిగా డాక్టర్ తిరుపతి ఎన్నికైన సందర్భంగా హుజురాబాద్, జమ్మికుంట మండలాలకు చెందిన పలువురు ప్రముఖులు, వైద్యులు హర్షం వ్యక్తం చేశారు.

# సింగరేణి కాలువ తవ్వకం వల్ల రైతు పంట నష్టం



## అధికారుల నిర్లక్ష్యంపై రైతు ఆవేదన

## నష్టపరిహారం చెల్లించాలని మాజీ సర్పంచ్ డిమాండ్

**రామగిరి, అక్టోబర్ 13 (మనం న్యూస్):** సింగరేణి కాలువ తవ్వకం తో ఒక రైతు పంటకు నష్టం వాటిల్లింది. లద్నాపూర్ భూనిర్వాసితులకు రత్నాపూర్ గ్రామ శివారులో ఇంటి స్థలాలు ఇచ్చారు. రాంనగర్, రత్నాపూర్ పాత ప్లాట్లు, పన్నూరు నుంచి వచ్చే వరద నీరు వెళ్లిపోవడానికి రత్నాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వరకు భూసేకరణ చేశారు. ఇందులో నుంచి భారీ మట్టి కాలువ తవ్వించారు. సిమెంట్ కాలువ నిర్మించకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు అది కాస్తా కూలిపోతుంది. ఇదే క్రమంలో ఈ కాలువకు గండి పడి పక్కనే ఉన్న ఉడుత అశోక్ పొలంలోకి వరద నీరు మరలి పంట నష్టం జరిగింది. దీంతో ఆయన పంటకు నష్టం వాటిల్లింది. ఈ విషయంపై స్థానిక జీఎం కు ఆగస్టు నెలలో ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని రైతు ఉడుత అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సింగరేణి అధికారులు స్పందించి రైతుకు జరిగిన పంట నష్టం పై విచారణ జరిపి రైతుకు నష్టపరిహారం చెల్లించాలని రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు డిమాండ్ చేశారు.


# ఆర్జీ కోల్ మైన్ ప్రాజెక్ట్ పనులను త్వరితగతిన పూర్తి చేయండి



**రామగిరి, అక్టోబర్ 13 (మనం న్యూస్):** రామగుండం కోల్ మైన్ ప్రాజెక్ట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డైరెక్టర్(ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జి.ఎం కార్యాలయం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు తో పాటు సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆర్జీ కోల్ మైన్ ప్రాజెక్ట్ పురోగతి పనులు, ఓసీపీ-2 ఉపరితల గని పురోగతి పనులు, సి-5 ఓబి (మట్టి వెలికితీత) పై డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు చర్చించి, దిశానిర్దేశం చేసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగుండం కోల్ మైన్ ప్రాజెక్ట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అందుకు కావలసిన ప్రణాళికలను రూపొందించుకోవాలని, అలాగే ఓసీపీ-2 ఉపరితల గని పురోగతి పనులు త్వరగా పూర్తి చేయాలని, నిర్దేశించిన ఓ.బి (మట్టి వెలికితీత), బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించే దిశగా ఎప్పటికప్పుడు కార్యాచరణ సిద్ధం చేసుకుంటూ ముందుకెళ్లాలన్నారు. ప్రస్తుతం మార్కెట్ లో ఉన్న పరిస్థితుల పట్ల ఉద్యోగులకు అవగాహన కల్పిస్తూ లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలన్నారు. భద్రత తో కూడిన ఉత్పత్తి, రవాణా సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా 6 నెలల సమయం ఉందని, ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ, ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలని కోరారు. అనంతరం అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించి నడుస్తున్న పనుల వివరాలను తెలుసుకున్నారు. ఈ సమావేశంలో రెస్క్యూ జీ.ఎం కె.శ్రీనివాస్ రెడ్డి, ఏరియా ఇంజినీర్లు వై.వి.శేఖర్ బాబు, కె. యాదయ్య, ఎస్వోటుజిఎంలు ఎం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ లు సి.హెచ్.వెంకటరమణ, జె.రాజశేఖర్, పర్యావరణ అధికారి రాజారెడ్డి, ఎస్టేట్స్ అధికారి ఐలయ్య, ప్రాజెక్ట్ ఇంజినీర్లు ఉదయ్ భాస్కర్, చంద్ర శేఖర్, రఘురామ్, మేనేజర్లు పాపయ్య, కె.వి.రామరావు, పెంచలయ్య, సుధాకర్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, ఇతర అధికారులు, సి5 అధికారులు పాల్గొన్నారు.

# మంథని నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి**



వేదాలకు నిలయంగా ఉన్న మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే మా లక్ష్యం అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం సోమవారం రాష్ట్ర దిద్దిన శ్రీధర్ బాబు మంథని క్యాంపు కార్యాలయంలో ముత్తారం మంథని రామగిరి కమాన్ పూర్ మండలాలకు సంబంధించిన 87 మంది లబ్ధిదారులకు చెక్కులు, 38 మంది లబ్ధిదారులకు శ్రీధర్ బాబు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి వారంలోనే ప్రజలకు ఇచ్చిన హామీ మీదకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందన్నారు.ప్రభుత్వ ఉద్యోగులను అప్పటి ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేసిందని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సకాలంలో వేతనాలు అందిస్తున్నమని ఆయన తెలిపారు.ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందించే చెక్కు లు లక్ష్మి వంటి సంక్షేమ పథకాలు అమలు ఎక్కడ ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నమన్నారు. రికార్డు స్థాయిలో సహాయ నిధి మంజూరు చేస్తున్నారన్నారు. పరిశ్రమల్లో అవసరమైన నైపుణ్యాలను యువతకు అందించే దిశగా ఐటిఐ కేంద్రాలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా చేయడం జరిగిందన్నారు.రూ.35 ఓట్ల రూపాయలతో ఏటిసి ప్రారంభించమని మంత్రి తెలిపారు.45 కోట్ల రూపాయలను ఖర్చు చేసి మంథని పట్టణంలో నూతనంగా ఏటీసీ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మంథని ప్రజలకు ఉపయోగపడే విధంగా పట్టణంలో వివిధ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి10 కోట్ల రూపాయలు మంజూరు చేసామన్నారు.మంథని పట్టణ హెడ్ క్వార్టర్స్ లో 30 కోట్ల రూపాయలతో అంతర్గత సిసి రోడ్లు నిర్మించామని ఆయన తెలిపారు.అంబేద్కర్ భవన నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు చేయమన్నారు. పట్టణంలోని వివిధ దేవాలయాలకు లక్షల రూపాయల నిధులను మంజూరు చేసామన్నారు.ఎటిసి కేంద్రంలో చదివే విద్యార్థులకు వచ్చేయుక్త సంవత్సరం నుంచి ప్రతి ల 2000 రూపాయలను స్కాలర్షిప్ అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

## ఘనంగా సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవం

**కోరుట్ల, అక్టోబర్ 13 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషన్ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవం హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు పీవీ శ్రీనివాస్ రావు దేశాల భూపాల్ ముఖ్య అతిథులుగా హాజరైన వారు. రిటైర్డ్ జడ్జీలు, రిటైర్డ్ న్యాయమూర్తులు, సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయవాదులు కూడా పాల్గొన్నారు. జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చంటి ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షురాలు సురా స్రవంతి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించబడ్డాయి. డాక్టర్ చంటి ముదిరాజ్ మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం కేవలం చట్టం మాత్రమే కాదు, ఇది ప్రజలకు అధికారాన్ని ఇచ్చే సాధనం. ప్రతి పౌరుడు ఈ హక్కును తెలుసుకొని వినియోగించుకోవాలి అన్నారు. రాష్ట్ర అధ్యక్షురాలు సురా స్రవంతి మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు సమాచార హక్కు చట్టంపై స్పష్టత కల్పిస్తామని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర కమిషనర్లు ప్రజలకు సమాచార హక్కు చట్టం యొక్క అవసరాన్ని, దాన్ని ఎలా వినియోగించుకోవాలో దుర్వినియోగం చేసే అధికారులపై తీసుకునే చర్యలను వివరించారు. సమాచార హక్కు చట్టం 2005 అక్టోబర్ 12న అమల్లోకి వచ్చిందని, ఇది రాజ్యాంగంలోని 19వ, 22వ ఆర్టికల్స్ ఆధారంగా ప్రజలకు వాక్స్వాతంత్ర్యం సమాచారాన్ని పొందే హక్కు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని 33 జిల్లాల అధ్యక్షులు వారి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ప్రజల్లో అవగాహన పెంపునకు, పారదర్శక పాలనకు, అవినీతి నిర్మూలనకు కట్టుబడి పనిచేస్తున్నట్లు నేతలు తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా జగిత్యాల జిల్లా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నియమించబడ్డారు. జిల్లా అధ్యక్షునిగా వోడ్నాల రామారావు, ప్రధాన కార్యదర్శిగా గట్ల ప్రకాష్, జిల్లా అధికార ప్రతినిధిగా చింత సూర్యనారాయణ ప్రసాద్, జిల్లా కన్వీనర్గా బద్రి సృజన్ కుమార్, కో-కన్వీనర్గా గోన అక్షయ నియమితులయ్యారు. ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షునిగా బుర్రాన్ నాగరాజు, కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షునిగా అబ్బోరి రాజనర్సయ్య, అధికార ప్రతినిధిగా కైలాస సాయి కృష్ణ నియమించబడ్డారు. జిల్లా అధ్యక్షుడు శ్రీ వోడ్నాల రామారావు మాట్లాడుతూ, త్వరలోనే జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి, సమాచార హక్కు చట్టం అమలు పై జిల్లా కలెక్టర్ తో మాట్లాడి తదుపరి రాష్ట్ర కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహిస్తామన్నారు. ప్రజలు తమ హక్కులపై అవగాహన పెంచుకొని, సమస్యల పరిష్కారానికి ఈ చట్టాన్ని వినియోగించుకోవాలి అని తెలిపారు.



# పుట్టినరోజు వేడుకను సేవా కార్యక్రమంగా మార్చిన లయన్స్ క్లబ్

**జన్మదిన వేడుకలకు నిజమైన అర్థం మరొకరి జీవితంలో వెలుగు నింపడమే**

**క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్**




**రామగిరి, అక్టోబర్ 13 (మనం న్యూస్):** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కల్వచర్ల గ్రామానికి చెందిన బోగ్గుల కనకయ్య ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఆరోగ్య సమస్యల కారణంగా తాను పని చేసుకోలేక ఇబ్బంది పడుతున్న విషయం లయన్స్ క్లబ్ దృష్టికి రాగా వెంటనే స్పందించి సోమవారం గౌడ సత్తన్న వారి కూతురు వైష్ణవి పుట్టిన రోజు సందర్భంగా సహాయం చేయడానికి ముందుకు రావడం జరిగింది. వారితో పాటు క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి, డాక్టర్ శరణ్య యాదవ్, కల్వచర్ల మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య సహకారంతో బోగ్గుల కనకయ్యకు రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. అనంతరం లయన్స్ క్లబ్ క్లబ్ ప్రెసిడెంట్ మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ మన సమాజంలో ఇలాంటి అవసరమైన సందర్భాల్లో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని. మానవతా విలువలు మనల్ని ఒక్కటిగా ఉంచుతాయని. జన్మదిన వేడుకలకు నిజమైన అర్థం మరొకరి జీవితంలో వెలుగు నింపడమే అని నమ్ముతూ లయన్స్ క్లబ్ ఎప్పుడూ ఇలాంటి సహాయ కార్యక్రమాల్లో ముందుండేందుకు కట్టుబడి ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఎల్సిఐఎఫ్ కో ఆర్డినేటర్ మొల్మురి శ్రీనివాస్, డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య, మాజీ వార్డు సభ్యులు బుస బాపన్న తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకలో చెట్టు నాటడం

**– పర్యావరణ ప్రేమికుడు గౌడ సత్తన్న కుటుంబం ఆదర్శం**



**రామగిరి, అక్టోబర్ 13 (మనం న్యూస్):** సింగరేణి ఉద్యోగి, పర్యావరణ ప్రేమికుడు గౌడ సత్తన్న కుమార్తె వైష్ణవి పుట్టినరోజును పురస్కరించుకుని ఆదివారం సింగరేణి సెంటనరీ కాలనీ లోని మార్కెట్ ఏరియాలో చెట్టు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగిరి ఏఎస్ఐ వినోద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తరహా సాంప్రదాయాలతో పుట్టినరోజులు జరుపుకోవడం యువతకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఒక్కొక్కరి చొరవతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుంది. ఒక చెట్టు నాటితే అది తరం తారలు ప్రాణ వాయువు అందిస్తుంది అని పేర్కొన్నారు. అనంతరం గౌడ సత్తన్న మాట్లాడుతూ పిల్లల పుట్టినరోజులు కేకుల కంటే ఇలా చెట్లు నాటడం వల్ల వారిలో సహజ ప్రేమ, ప్రకృతి పట్ల గౌరవం పెరుగుతుంది అన్నారు. ఆయన నేటి తరానికి పర్యావరణం పై చైతన్యం కలిగించాలనే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం కుటుంబ సభ్యుల పుట్టినరోజుల సందర్భంగా చెట్లు నాటుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, సెంటనరీ కాలనీ నివాసితులు పాల్గొన్నారు.

# డిపార్ట్మెంటల్ స్థాయి హాకీ పోటీలను ప్రారంభించిన ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్

**రామగిరి, అక్టోబర్ 13 (మనం న్యూస్):** రామగుండం -3 అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఏరియా లో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులకు హాకీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగులకు వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా రీజినల్, కంపెనీ, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి ఏరియా పేరు నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, బెల్లం శ్రీనివాస్, డివై పిఎం వి.సునీల్ ప్రసాద్, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య, తో పాటు ఇతర క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# హత్యాయత్నం కేసు నిందితుడు అరెస్టు

## బంగారం, నగదు, మత్తు మాత్రలు, మొబైల్ పోన్ స్వాధీనం

## కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం




**కరీంనగర్ అక్టోబర్ 13(మనం బ్యూరో):** కరీంనగర్ జిల్లా, గంగాధర పోలీసు స్టేషన్ పరిధిలోని గర్షకుర్తి గ్రామంలో ఇటీవల జరిగిన వృద్ధ దంపతులపై హత్యాయత్నం, హత్య కేసులో గంగాధర పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు కత్తి శివ (37) ను అరెస్టు చేసి, అతని వద్ద నుండి దొంగిలించిన బంగారు ఆభరణాలు నేరానికి ఉపయోగించిన మత్తు మాత్రలను, సెల్ పోన్ ను స్వాధీనం చేసుకున్నామని పోలీస్ కమిషనర్ గౌడ్ తలిపారు.. సోమవారం పోలీస్ కమిషనరేట్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సంఘటన వివరాలను వెల్లడించారు.గర్షకుర్తి గ్రామానికి చెందిన గజ్జల శంకరయ్య (76), అతని భార్య గజ్జల లక్ష్మి (70) అనువారు ఒంటరిగా ఉంటున్నారు.వారి ఇంటికి సమీపంలో ఉండే నిందితుడు కత్తి శివ అనునతను అప్పుడప్పుడు వారికి బయట నుండి మందులు, అవసరము ఉండే ఇంటి సామానులు తెచ్చి ఇచ్చి సహాయపడేవాడు. శివ ఈ మద్య ఆన్ లైన్ లో బెట్టింగ్ లు, పేకాట లాంటి వాటికి అలవాటు పడి, అప్పులు ఎక్కువ అయి, ఖర్చులు, జల్సాల నిమిత్తం డబ్బులు అవసరము అయి, గజ్జల శంకరయ్య మరియు లక్ష్మి లను చంపి, లక్ష్మీ మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడును దొంగిలించాలని పథకం వేశాడు. కానీ వారిని డైరెక్ట్ గా హత్య చేస్తే దొరికిపోయి తనకు శిక్ష పడుతుందని, వారికి తెలియకుండా, వృద్దులు వాళ్ళకే ఏదో అనారోగ్యం వచ్చి చనిపోయారు అని క్రియేట్, చేసి, వాళ్ళు చనిపోయిన తరువాత బంగారం దొంగతనం చేయాలన్న ఉద్దేశ్యముతో, ప్లాన్ ప్రకారం తాను గతంలో ముంబైలో కల్లు దుకాణంలో పని చేస్తున్నప్పుడు, కల్లు దుకాణము యజమాని మత్తు కోసం కల్లులో కలిపే టాబ్లెట్లు ఎవరికి తెలియకుండా దాచుకుని, ప్లాన్ ప్రకారం అక్టోబర్ 7, 2025 ఉదయం 08:30 గంటల సమయంలో, శంకరయ్య, లక్ష్మిలకు జ్వరం, జలుబు , దగ్గు ఒళ్లు నొప్పులు ఉన్నాయని తెలుసుకొని, వారి ఇంటికి తన దగ్గరున్న మత్తు మాత్రలు ఆ వృద్దుల వద్దకు తీసుకపోయి, ఇవి వేసుకుంటే మీ జ్వరం, జలుబు , దగ్గు ఒళ్లు నొప్పులు వెంటనే తగ్గుతాయని నమ్మించి, అ ఇద్దరు వృద్దులు ఒక్కొక్కరు ఆరు మాత్రలు చొప్పున మింగేలా చేశాడు. అవి మింగిన సుమారు రెండు గంటల తరువాత ఆ ఇద్దరు వృద్దులు మత్తులోకి అపస్మారక స్తితిలోకి వెళ్లిన తర్వాత, నిందితుడు వారి ఇంటికి వెళ్ళి, లక్ష్మి మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడును దొంగిలించి పరారయ్యాడు. అనంతరం అదే రోజు గ్రామంలోని కట్ల శ్రీనివాసాచారి అనే గోల్ స్మిత్ వద్ద ఆ బంగారాన్ని అమ్మి రూ.1,85,000/- నగదు తీసుకున్నట్లు విచారణలో నిందితుడు అంగీకరించాడు. ఆ బంగారం కొన్నటువంటి శ్రీనివాసాచారి వద్ద గతములో కత్తి శివ తన బార్య బంగారు నగలు అమ్మయినందున, అతను నమ్మి, ఆ బంగారం కొని, శివకు డబ్బులు ఇవ్వడం జరిగినది. బంగారం వ్యాపారి ఇచ్చిన డబ్బులు శివ తన అప్పులు తీర్చుకోవడం, పేకాట, ఆన్లైన్ బెట్టింగ్ యాప్ల కోసం ఆ డబ్బును ఖర్చు చేసినట్లు తెలిపాడు. అపస్మారక స్థితిలో ఉన్న వృద్దులు శంకరయ్య మరియు లక్ష్మిని సాయంత్రం ఆసుపత్రికి తరలించగా, అక్టోబర్ 08, 2025 మధ్యాహ్నం శంకరయ్య చికిత్స పొందుతూ మరణించాడు. వృద్దురాలు లక్ష్మి ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగా ఉందని అన్నారు.

### నిందితుడి నుంచి స్వాధీనం చేసుకున్న వివరాలు

నగదు: రూ. 25,000/- మత్తు మాత్రలు: 11 బ్లూ కలర్ కవర్ లో గల మత్తు మాత్రలు, దొంగిలించబడిన బంగారం: 20 గ్రాములు 250 మిల్లీగ్రాముల బరువుగల బంగారు పుస్తెల తాడు (కట్ల శ్రీనివాస జ్యువెలరీ షాప్ యజమాని కట్ల శ్రీనివాసు నుండి) టెక్నో ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ మరియు సిమ్ కార్డు స్వాధీనం చేసుకున్నారు. వ్యసనాలు, అప్పుల కారణంగానే నిందితుడు ఈ దారుణానికి పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. నిందితుడిపై హత్య, దోపిడీ తదితర సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, రిమాండ్కు తరలించడం జరుగుతుంది. మొదట అనుమానాస్పద మృతిగా ఈ కేసును నమోదు చేసుకుని, డిటెక్ట్ చేయుటకు ఛాలెంజ్ గా తీసుకున్న పోలీస్ విజయ కుమార్, ఏ.సి.పి రూరల్ ఆద్వర్యంలో, ప్రదీప్ కుమార్, ఇన్స్ పెక్టర్ ఆఫ్ పోలీస్, చొప్పదండి, వంశీకృష్ణ, ఎస్.ఐ ఆఫ్ పోలీస్ గంగాధర, చారి హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ లు జంపన్న అరవింద్ లను కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభినందించినారు.

# మృత్యుకూపంగా మారిన గుమ్లాపూర్ వెంకటాపూర్ శివారు



**కోరుట్ల, అక్టోబర్ 13 (మనం న్యూస్) :** కోరుట్ల మండలం గుమ్లాపూర్, వెంకటాపూర్ శివారు ప్రాంతొ అనేక మంది ప్రాణాలను బలిగొన్టూ మృత్యువులకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిపోయింది. ఆదివారం గుమ్లాపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ మృతి చెందిన ఘటన మరువకముందే సోమవారం ఇదే ప్రాంతంలో కోరుట్ల పట్టణాని చెందిన మారుపాక వినోద్ మృతి చెందడం పలువురిని భయాందోళనలకు గురి చేసే అంశం. ఈ ప్రాంతంలో సంవత్సరానికి అనేకమంది ప్రాణాలు పలు ప్రమాదాలలో పోతుండటం స్థానిక గుమలాపూర్, వెంకటాపూర్, మోహన్ రావు పెట్, కోరుట్ల పట్టణంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి చెందిన ఘటన కోరుట్ల మండలంలో చోటు చేసుకుంది. స్థానికుల అందించిన సమాచారం ప్రకారం కోరుట్ల పట్టణానికి చెందిన మారుపాక వినోద్ అనే వ్యక్తి వృత్తి రీత్యా మోటార్ వైండింగ్ పనులు చేస్తుంటాడు. అదే క్రమంలో సోమవారం రోజు ద్విచక్ర వాహనం పై జగిత్యాలకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో, సాయంత్రం గుర్తు తెలియం వాహనం ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి రెండు సంవత్సరాల కుమారుడు ఉన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నారు. కోరుట్ల, మెట్పల్లి, జగిత్యాల పట్టణాల పరిసర ప్రాంతాలకు చెందిన వాహనదారులు ఈ ప్రాంతంలో రాత్రిపూట ప్రయాణం చేయకుండా పగటి వేళల్లో కూడా జాగ్రత్త వహించాలని స్థానిక గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కొరియర్, కార్గో సెంటర్లలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

## ప్రజల భద్రతే లక్ష్యం సీపీ గౌష్ ఆలం



**కరీంనగర్ అక్టోబర్ 13(మనం బ్యూరో):** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని టౌన్ డివిజన్లో ఉన్న కొరియర్ ఆఫీసులు, కార్గో సెంటర్లు పార్సెల్ సెంటర్లలో పోలీసులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలకు పోలీసు కమిషనర్ గౌష్ ఆలం స్వయంగా బస్టాండ్ ఆర్టీసీ కార్గో కార్యాలయం వద్ద పర్యవేక్షించారు. నిషేధిత వస్తువుల అక్రమ రవాణాను గుర్తించేందుకు ఈ తనిఖీల్లో ప్రత్యేకంగా శిక్షణ పొందిన పోలీసు జాగిలాలు 'రాంబో' (ట్రాకర్), 'లియో' (నార్కోటిక్), 'మైకి', 'టైసన్' (స్నిఫర్) పాల్గొన్నాయి. టౌన్ డివిజన్ పరిధిలోని కిసాన్ నగర్, బొమ్మకల్ చౌరస్తా, హౌసింగ్ బోర్డు కాలనీ, రామ్ నగర్, ముఖరాంపుర, జ్యోతి నగర్, కాశ్మీర్ గడ్డ, గోదాం గడ్డతో పాటు పలు ముఖ్య ప్రాంతాలలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో ఉన్న కొరియర్, కార్గో కార్యాలయాలలో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. ఈ ఆకస్మిక తనిఖీల గురించి పోలీసు కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, 'కొరియర్, కార్గో మార్గాల ద్వారా ఆబ్జెక్షన్ మెటీరియల్ అయిన నిషేధిత మాదక ద్రవ్యాలు, గంజాయి, ఎక్స్ప్లోజివ్స్, ఫైర్ ఆరమ్స్ అక్రమంగా రవాణా అవుతున్నాయనే అనుమానంతో ఈ తనిఖీలు నిర్వహించాం. ప్రజల రక్షణార్థం అక్రమ రవాణాను అరికట్టేందుకు ఈ ఆకస్మిక తనిఖీలు కొనసాగిస్తాం' అని స్పష్టం చేశారు.ప్రజలు పోలీసులకు సహకరించి, అనుమానాస్పద పార్సెల్లు లేదా కార్యకలాపాల గురించి సమాచారం అందించాలని సీపీ కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, జాన్ రెడ్డి , పుల్లయ్య ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# కరీంనగర్ డీసీసీ అధ్యక్ష పదవికి వెలిచాల దరఖాస్తు




**కరీంనగర్ అక్టోబర్ 13(మనం బ్యూరో):** డిసిసి అధ్యక్ష పదవి ఎన్నిక కోసం ఏఐసీసీ పరిశీలకులు రానున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావుకు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరుతూ సోమవారం మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు డిసిసి కార్యాలయంలో దరఖాస్తు అందజేశారు. డిసిసి పిఆర్ఓలు దొంతి గోపి, న్యాత శ్రీనివాస్ కు దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మీడియాతో మాట్లాడుతూ 1981 నుంచి కాంగ్రెస్ పార్టీలో వెలిచాల రాజేందర్ రావు ప్రస్థానం మొదలైందని పేర్కొన్నారు. 1987 లో ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి యూత్ కాంగ్రెస్ లో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా, సంయుక్త కార్యదర్శిగా పనిచేశారని తెలిపారు. అదేవిధంగా రాజేందర్ రావ్ గుండి గోపాలరావుపేట సింగిల్ విండో చైర్మన్ గా, కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పనిచేశారని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్టేట్ చాంబర్ ఆఫ్ మార్కెట్ కమిటీ అసోసియేషన్ చైర్మన్ గా, నెడ్ క్యాప్ గా డైరెక్టర్ పనిచేశారని చెప్పారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రత్యేక కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. 2024లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థిగా రాజేందర్రావు పోటీ చేశారనీ, ఎన్నికల్లో మూడు లక్షల అరవై వేల ఓట్లు సాధించారని తెలిపారు. అతికొద్ది సమయంలోనే భారీ ఓట్లను సాధించి రికార్డు సృష్టించారని చెప్పారు. కరీంనగర్ ప్రజలకు రాజేందర్ రావు అందుబాటులో ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నారనీ, నీతి నిజాయితీగా వ్యవహరిస్తూ మంచి పేరు తెచ్చుకుంటున్నారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ సీనియర్ కాంగ్రెస్ నేత జగపతిరావు కరీంనగర్ అభివృద్ధి ప్రదాత అనీ, వారి తనయుడు జగపతిరావు అడుగుజాడల్లో నడుస్తూ తండ్రి ఆశయ సాధనకు కృషి చేస్తూనే, కరీంనగర్ ప్రజలకు అండగా ఉంటున్నారని తెలిపారు. అదేవిధంగా రాజేంద్ర రావు తల్లిదండ్రులు జగపతిరావు సరళాదేవి పేరిట సరల్ జగ్ అనే ట్రస్టును ఏర్పాటుచేసి పేద ప్రజలకు సాయం చేస్తున్నారని పేర్కొన్నారు. నీతిగా నిజాయితీగా సౌమ్యుడిగా వ్యవహరిస్తున్న వెలిచాల రాజేందర్ రావుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పెద్దలు డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరారు. రాజేందర్రావు డిసిసి అధ్యక్ష పదవికి అన్ని విధాల అర్హుడు అనీ, సమర్థుడని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ విషయాలను అన్నింటినీ పరిగణనలోకి తీసుకొని డిసిసి అధ్యక్షుడిగా రాజేందర్ రావును నియమించాలని అధిష్టానాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఆకుల ప్రకాష్, ఆకుల నరసన్న, డిసిసి ప్రధాన కార్యదర్శి మూల వెంకట రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వేల్పుల వెంకటేష్, గండి రాజేశ్వర్, ఉప్పరి రవి, శ్రావణ్ నాయక్, జువ్వాడి మారుతి రావు, బాషవేణి మల్లేశం పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ ప్రాథమిక కేంద్రాలలో నమోదు పెంచాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ అక్టోబర్ 13(మనం బ్యూరో):** జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న ప్రీ ప్రైమరీ కేంద్రాలలో నమోదును పెంచాలని, ప్రతి కేంద్రంలో 20 మంది పిల్లలు తగ్గకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎంఈఓలు, ఎంపీడీవోలు, సిడిపివోలతో పూర్వ ప్రాథమిక పాఠశాలలపై సమీక్షించారు. జిల్లాలో నిర్వహిస్తున్న 20 పూర్వ ప్రాథమిక కేంద్రాల్లో నమోదు తక్కువగా ఉందని, వారం రోజుల్లోగా ప్రతి కేంద్రంలో 20 మంది పిల్లలను నమోదు చేయించాలని ఆదేశించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కేంద్రాల్లో ఇప్పటికే ఇన్స్ట్రక్టర్, ఆయా నియామకం పూర్తయిందని తెలిపారు. ఐసిడిఎస్, విద్యాశాఖ, ఎంపీడీవోలు సమన్వయంతో ఈ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పన పూర్తి చేయించాలన్నారు. సమర్థవంతంగా కేంద్రాలను నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, సిడిపివోలు, ఎంపీడీవోలు, ఎంఈవోలు పాల్గొన్నారు.

# కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ హుండీ లెక్కింపు





**మల్యాల, అక్టోబర్12, ( మనం న్యూస్) :** మల్యాల మండలం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ హుండీని సోమవారం లెక్కించినట్లు ఆలయ నిర్వహణ అధికారి శ్రీకాంత్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆలయ కార్య నిర్వహణాధికారి, ఉప కమిషనర్ సమక్షంలో శ్రీ వెంకట అన్నమాచార్య సేవ ట్రస్ట్ కరీంనగర్ వారిచే 12 హుండీలు లెక్కించగా 81 రోజులకు గాను హుండీ ఆదాయం 1కోటి 8లక్షల 72వేల 591 రూపాయలు ఆలయానికి ఆదాయం సమకూరినట్లు, ఆయా దేశాలకు చెందిన విదేశీ కరెన్సీ 55 నోట్లు వచ్చినట్లు ఈవో పేర్కొన్నారు. హుండీలలో మిశ్రమ వెండి, బంగారం కానుకల రూపంలో వచ్చిన వాటిని తిరిగి బ్యాగులో వేసి సీలు వేసి హుండీలో భద్రపరచినట్లు వారు తెలిపారు. ఈ యొక్క హుండీ లెక్కింపు కార్యక్రమములో పర్యవేక్షణ అధికారి యం. రాజమౌళి, ఎన్ .సుప్రియ సహాయక కమిషనర్ ,దేవాలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ, రఘు, ఆలయ పరిశీలకులు సునీల్ కుమార్, నీలం చంద్రశేఖర్, హరిహరానాద్, ఆలయ సిబ్బంది రాములు, అశోక్, శ్రీనివాస్, , మహిళ కానిస్టేబుల్, హోంగార్డులు, బ్యాంకు సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యమును మరింత మెరుగుపరచాలి

## నగరపాలక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

**కరీంనగర్ అక్టోబర్ 13(మనం బ్యూరో):** పారిశుధ్య అధికారులు, సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వర్తించి నగర పారిశుధ్యంను మరింత మెరుగు పరచాలని నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో సోమవారం పారిశుధ్య విభాగం ఎస్ఆర్లు, జవానులతో సమీక్షా సమావేశం జరిగింద. సమావేశం లో పారిశుధ్యం మెరుగు, ట్రేడ్ లైసెన్స్ జారీ, రెన్యూవల్, ట్రేడ్ లైసెన్స్ పన్నుల వసూలు, యూజర్ చార్జీల వసూలు, 100 శాతం డోర్ టూ డోర్ కలెక్షన్, సెగ్రిగేషన్, కమర్షియల్ మిక్సింగ్ నివాస గృహాల వివరాల సేకరణ, ప్లాస్టిక్ నివారణ, పండగ సందర్భంగా వారం రోజుల పాటు డివిజన్ వారిగా ప్రత్యేక పారిశుధ్య పనులు, పారిశుధ్య పనుల పై ప్రజలకు అవగాహన, జీవిపి పాయింట్ల వద్ద పర్యవేక్షణ, చెత్త వేసే వారి పై జరిమానాల విధింపు, ఈఎస్ఐ వినియోగం, వీదుల్లో పశువుల సంచారం, డాగ్స్ బర్త్ కంట్రోల్, తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పారిశుధ్య పనుల్లో డివిజన్ వారిగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కార చర్యల పై అధికారులు సిబ్బంది కి సూచనలు చేస్తూ... ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ మాట్లాడుతూ.... నగర పారిశుధ్య పనుల్లో ఎస్ఆర్లు జవానులు నిర్లక్ష్యం వహిస్తే... సంబంధిత జవానుల పై చర్యలు తప్పవని వారు. భాధ్యతగా పని చేసి నగర పారిశుధ్యంలో మార్పులు తేవాలని... ప్రతి రోజు ఉదయం 5 గంటలకే జవానులు ఎస్ఆర్లు ఫీల్ లో పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతి ఇంటికి స్వచ్ ఆటోలు వెల్లి చెత్త సేకరణ వంద శాతం జరిగేలా చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. ప్రతి ఇంటి నుండి చెత్త వేరు చేసేలా చర్యలు తీస్కోవడంతో పాటు ప్రజలకు చెత్త పై అవగాహన చెయ్యాలన్నారు. ప్రధానంగా పది రోజుల్లో డ్రైడ్ లైసెన్స్ పూర్తి చేయడంతో పాటు ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్, కొత్త ట్రేడ్ లైసెన్స్ జారీ, మేజర్ మెంట్ల తక్కువ ఎక్కువలు సరి చేయడం, కోత్తగా షాపులకు వెంటనే ట్రేడ్ లైసెన్స్ కట్టించడం, కమర్షియల్ మిక్సింగ్ హౌజ్ ల ప్రాపర్టీ వివరాలను సేకరించాలని ఆదేశించారు. డివిజన్ వారిగా హౌజ్ నెంబర్ల లిస్టు ప్రకారం ట్రేడ్ లైసెన్స్ ఉందా లేదా ఫీల్ లెవల్ లో తనిఖీ చేయాలని కోరారు. సెగ్రిగేషన్ సక్రమంగా జరిగేలా చర్యలు తీస్కుంటూ.... డీఆర్ సీసీ లకు స్వచ్ఛ ఆటోలు వెల్లేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డివిజన్ వారిగా పిన్ పాయింట్ ప్రోగ్రాం తయారు చేసి పిన్ పాయింట్ ప్రకారం పారిశుధ్య పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్వచ్ఛ ఆటోలకు డివిజన్ వారిగా ఎన్ని నివాస గృహాలు కేటాయించారో డ్రైవర్ తో పాటు వాటి పూర్తి వివరాలను అందించాలని ఆదేశించారు. ప్రతి నెల యూజర్ చార్జీలు వసూలు చేయడంతో పాటు జీవిపి పాయింట్ల పై ఎస్ఆర్లు జవానులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జీవిపి పాయింట్ల వద్ద చెత్త పడకుండ చర్యలు తీస్కుంటు చెత్త వేసే వారిని గుర్తించి జరిమానాలు తప్పక విధించాలని అన్నారు. ప్లాంటేషన్ డేబ్రిస్ ను వేరుగా సేకరించి ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదేశానికి తరలించేలా చర్యలు తీస్కోవాలని అన్నారు. డివిజన్ వారిగా ఖాళీ స్థలాల యజమానులకు వారి ప్లాట్లను శుభ్రం చేస్కునేలా నోటీసులు జారీ చేసి... నగరపాలక సంస్థ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్లాట్లు శుభ్రం చేస్కోని వారికి జరిమానాలు కూడ విధించాలని ఆదేశించారు. పశువులను వీదుల్లో వదిలేసే వారిని గుర్తించి వారికి కూడ నోటీసులు జారీ చేయాలన్నారు. పండగ తర్వాత రోడ్ల పై పశువులు ఎక్కడ కనిపించిన వాటిని స్వాదీన పరుచుకొని ప్రత్యేక షెడ్డుకు తరలించాలని ఆన్నారు. వీది కుక్కలకు బర్త్ కంట్రోల్ ఆపరేషన్ చేసేందుకు ప్రత్యేక చర్యలు తీస్కుంటున్నట్లు తెలిపారు. కోతుల సంచారం అధికంగా ఉన్న ప్రాంతాల్లో కొండముచ్చు ఫ్లేక్సీలు ఏర్పాటు చేసేలా చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. దీపావళి పర్వదినం సందర్భంగా వారం రోజుల పాటు ప్రతి డివిజన్ లో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. డివిజన్లతో పాటు నగర పరిసరా ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని.... డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. పారిశుధ్య కార్మీకులకు ఎలాంటి ఆనారోగ్య సమస్యలు వచ్చినా సమాచారం అందించాలని... వారికి ఈఎస్ఐ బెన్ ఫిట్స్ అందేలా చర్యలు తీస్కోవాలని అన్నారు. ప్రతి కార్మికులు, సిబ్బంది ఈఎస్ఐ స్కీంను సద్వినియోగము చేస్కోవాలని సూచించారు. పారిశుధ్య జవానులు ఎస్ఆర్లు బాధ్యత తో పని చేసి నగర పారిశుధ్య పనులను మరింత మెరుగు పరచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమీషనర్ ఖాధర్ మొహియుద్దీన్, హెల్త్ ఆఫీసర్ సుమన్, వెటర్నరీ ఆఫీసర్ దుర్గా ప్రసాద్ రెడ్డి, సానిటేషన్ సూపర్ వైజర్ శ్యామ్, ఎస్ఆర్లు జవానులు పాల్గొన్నారు.



# స్మశాన వాటికలో తగిన ఏర్పాటు చేయాలి

**కరీంనగర్, అక్టోబర్ 13(మనం బ్యూరో):** దీపావళి పండగ సందర్భంగా స్మశాన వాటికలో తగిన ఏర్పాట్లు చేయాలని కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. కరీంనగర్ లో సోమవారం నగరంలో పర్యటించారు. పారిశుధ్యంలో భాగంగా నగరంలో పలు చోట్ల పారిశుధ్య పనులను తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో గల స్మశాన వాటికను అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు. స్మశాన వాటిక పారిశుధ్య పనుల పై సూచనలు చేస్తూ.... దీపావళి పండగకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ మాట్లాడుతూ. దీపావళి పర్వదినం సంధర్భంగా నగరంలో చేసే దీపావళి ప్రత్యేక పూజలకు నగరపాలక సంస్థ ద్వారా తగిన ఏర్పాట్లు పూర్తి చేస్తామన్నారు. స్మశాన వాటికలో పారిశుధ్య పనులు చేపట్టేందుకు అధికారులు సిబ్బందిని ఆదేశించినట్లు తెలిపారు. ఖార్కానగడ్డ స్మశాన వాటికతో పాటు పూజలు ఆచరించే పలు స్మశాన వాటికల్లో కలుపు మొక్కల తొలగించి... చదును కార్యక్రమాలు చేపట్టేందుకు తగిన చర్యలు తీస్కుంటున్నట్లు తెలిపారు. దీపావళి పర్వదినం రోజు చేసే ప్రత్యేక పూజలకు ఎలాంటి లోటు పాట్లు లేకుండ అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఎక్కడ ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు తీస్కునేలా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. పండగ ఏర్పాట్ల పై అధికారులు సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టి పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ ఓ సుమన్, సానిటేషన్ సూపర్ వైజర్ శ్యామ్, ఎస్ఆర్లు, జవానులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ కు అత్యుత్తమ సి బి ఎస్ ఈ పాఠశాల అవార్డ్

**కరీంనగర్ అక్టోబర్ 13(మనం బ్యూరో):** తెలంగాణ రాష్ట్ర విద్యా రంగంలో అల్ఫోర్స్ విద్యాసంస్థలు చేస్తున్న కృషి చాలా విశిష్టమైనదని స్ఫూర్తిదాయకమైనదని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు . ఆదివారం (12వ అక్టోబర్) సాయంకాలం హైదరాబాద్ లోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాలకు అత్యుత్తమ సీబీఎస్ఈ పాఠశాల అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మాట్లాడారు. విద్యాసంస్థల ఆరంభం నాటి నుండే విద్యార్థులకు అత్యుత్తమ ప్రమాణాలు పాటిస్తూ, భారతదేశంలోని అగ్రశ్రేణి అధ్యాపకులచే నాణ్యతమైన విద్యను అందిస్తూ, విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దడమే కాకుండా భారతదేశంలోని ప్రఖ్యాతిగాంచిన విద్యా సంస్థలైన ఐఐటీలు, ఐఐఎంలు, ఎన్ఐటీలు, ఎయిమ్స్, మెడికల్ కళాశాలలో, సీఏ పరీక్షల ఫలితాలలో సీట్లు సాధించే విధంగా విజయం సాధింప చేస్తున్నామని పటిష్టంగా స్థిరపడేటట్టు చేస్తున్నామని గర్వంగా తెలిపారు.

విద్యాసంస్థల్లో అవలంబిస్తున్నటువంటి విద్యా విధానాలను అంతర్జాతీయ జాతీయస్థాయిలో ప్రశంసింపబడి విద్యారంగానికి తలమానికంగా నిలుస్తున్నదని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని అన్నారు.

విద్యాసంస్థల్లో విద్యా , క్రీడల పట్ల అవలంబిస్తున్నటువంటి విధివిధానాలకు ఆకర్షితులై జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఆల్ఫోర్స్ కు పురస్కారాలు వస్తున్నాయని అందులో భాగంగా హైదరాబాద్లో గ్లోబల్ ట్రైంఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఇండియా కంక్లేవ్ సమావేశంలో రాజకీయ ప్రముఖులు సముద్రాల వేణుగోపాల చారి సంస్థ ప్రతినిధుల చేతుల మీదుగా బెస్ట్ సీబీఎస్ఈ పాఠశాల అవార్డును స్వీకరించడం జరిగిందన్నారు.

ఈ అవార్డు రావడానికి అహర్నిశలు కృషి చేస్తున్న సిబ్బందికి చేయూతనందిస్తున్నటువంటి తల్లిదండ్రులకు అంకితమిస్తున్నట్లు తెలిపారు.

అవార్డు రావడం పట్ల తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు, ఉపాధ్యాయులు, యువజన సంఘాలు, విద్యార్థి సంఘాలు, కుల సంఘాల నేతలు, యువజన, క్రీడా సంఘం ప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ నరేందర్ రెడ్డి యొక్క కృషి చాలా స్ఫూర్తిదాయకమని వారి విద్యాసంస్థలు తెలంగాణ మహారాష్ట్రకు వన్నెతెస్తున్నాయని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, వివిధ విద్యా సంస్థల యజమాన్యాలు, యువజన, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

